

## చరిత్ర పుటల్లో.. హైమన్ డార్ఫ్ దంపతులు

■ గిరిజనులకు డార్ఫ్ దంపతుల సేవలు ఆదర్శనీయం ■ మార్లవాయిలో ఘనంగా డార్ఫ్ వర్ధంతి

■ హైమన్ డార్ఫ్-బెట్టి ఎలిజబెత్ ఆశయాల సాధన కోసం కృషి చేద్దాం ■ ఎంపీ గనేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 12 జనవరి 2025 | ■ 11 పేజీలు




5

# ఊళ్లకు పయనం

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

■ సంక్రాంతి నేపథ్యంలో విద్యాసంస్థలకు సెలవులు
■ పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు బారులు తీరిన జనం
■ బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు కిటకిట
■ స్వగ్రామాలకు చేరుతున్న విద్యార్థులు, ప్రజలు
■ కిటకిటలాడుతున్న బస్సులు, రైల్వేస్టేషన్లు
■ జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పోలీసులు

మూడు రోజుల ముచ్చటైన సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రజలు పల్లెబాట పట్టారు. పాఠశాలలకు సెలవులు ఇవ్వ డంతో పిల్లా పాపలతో కలిసి శనివారం సొంతూళ్లకు ప్ర యాణమయ్యారు. దీంతో ఉదయం నుంచే రహదారులు రద్దీగా మారాయి. జాతీయ రహదారి పొడవునా జంక్షన్‌లన్నీ జామ్ అయ్యాయి. రైళ్లు నిండిపోయాయి. ఉమ్మడి జిల్లా లోని రైల్వే స్టేషన్‌ల నుంచి వందల సంఖ్యలో ప్రయాణికులు బస్టాండ్‌కు చేరడంతో బస్టాండ్ కిక్కిరిసి పోయింది. అసలే ఉచిత ప్రయాణం వల్ల మహిళలతో రద్దీగా ఉండే బస్సులు ఇప్పుడు పట్నం జనం, ఉమ్మడి జిల్లాలోని ఆదిలా బాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల నుంచి ఊళ్ళకు వెళ్ళే జనాలతో నిండిపోతున్నాయి.



11

### 10 ఏళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్

## ఆదివాసీల అభివృద్ధికి ఏంచేశారో చెప్పాలి

■ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..
■ బీఆర్ఎస్ సర్కార్ ఆదివాసీలను పూర్తిగా విస్మరించింది
■ ఐటీడీఏలను నిర్వీర్యం చేసిన ఘనత బీఆర్ఎస్‌దే..
■ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు..
■ ఆదివాసీల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
■ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

10 ఏళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసీల అభివృద్ధికి ఏం చేశారో కవిత చెప్పాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రశ్నించారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విహార యాత్రకు వచ్చినట్లు ఇలా వచ్చి ఆలా వెళ్లిన కవిత తమ ఒత్తిడి వల్లనే సీఎం ఆదివాసీ ప్రతినిధులతో సమావేశమయ్యారని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఆదివాసీ వీరుడు కుమ్రం భీం కుటుంబానికి ఎం చేశారో చెప్పాలన్నారు. ఐటీడీఏలను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.



వివరాలు 6లో

## కుల,చేతి వృత్తులకు పీఎం విశ్వకర్మ

■ ఉపాధి కల్పిస్తున్న పథకం ■ రూ.1లక్ష నుంచి రూ.3లక్షల వరకు తక్షణ సహాయం

■ 5శాతం వడ్డీతో రుణం ■ కులంతో సంబంధం లేకుండా అమలు ■ కేంద్ర ప్రభుత్వ సిఫారసుతో వర్తింపు

వృత్తి నైపుణ్యం కలిగిన నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం 'విశ్వకర్మ యోజన' పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఎటు వంటి షూరిటీలు లేకుండా నేరుగా లబ్ధిదారుడి ఖాతాల్లోకి జమచేసే ప్రక్రియ కొనసాగిస్తుంది. ఈ విధానం ప్రారంభమై ఏడాదిన్నర కావస్తుంది. లబ్ధిదారుని వృత్తిని ఆధారంగా చేసుకుని దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా వృత్తులో శిక్షణ ఇచ్చి మరీ రుణం అందజేస్తుంది. దీంతో వారు ఉపాధి పొందవచ్చని పరిశ్రమల శాఖ అధికారులు చెబుతున్నారు. 4 సంవత్సరాలకు 5శాతం వడ్డీరేటుతో ప్రతి లబ్ధిదారునికి రూ.1లక్ష నుంచి రూ.3లక్షల వరకు రుణం అందించనున్నారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం వృత్తి నైపుణ్యం కలి గిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం. దీనినే పీఎం విశ్వకర్మ యోజన లేదా విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ అని పిలుస్తారు.

### రాజకీయాల్లో..

2లో

## హుందతనం ఉండాలి

■ రాజకీయంగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు
■ ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్కను పొగడడం తప్పు..
■ 'కంది'పై మండిపడ్డ ఎమ్మెల్యే పాయల్ శంకర్..



### ఆదివాసీలకు

## మంచి రోజులు

■ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌తోనే ఆదివాసీలకు న్యాయం
■ ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి
■ మాజీ ఎంపీ సోయం బాపూ రావు

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆదివాసీలకు ఒరిగిందేమీ లేదని, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించాలని అధికారులను ఆదేశించడం హర్షణీయమన్నారు. ఆదివాసీలకు ఇక మంచి రోజులు రాబోతున్నాయి అని మాజీ ఎంపీ సోయం బాపూ రావుఅన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.



### కథనాలు

## కదిలించాయ్..!

■ మాటేగాం పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయుడు రమణారావుపై కొనసాగుతున్న అధికారిక విచారణ
■ 'ప్రభాత సమాచారం' వరుస కథనాలకు స్పందన
■ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు రంగంలోకి బృందం

వివరాలు 11లో

# రాజకీయాల్లో హుందతనం ఉండాలి

- 30 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చిల్లర రాజకీయాలు చేయలేదు..
- బీసీలు రాజకీయంగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు..
- నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సతీక్కను పొగడడం తప్పు..
- మరోసారి ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- కంది శ్రీనివాస్ రెడ్డిపై మండిపడ్డ పాయల్ శంకర్



**ఆదిలాబాద్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
ముప్పై సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఎన్నడూ కూడా చిల్లర రాజకీయాలు, వ్యక్తిగతంగా దుషనాలు చేయలేదని, రాజకీయాల్లో హుందతనం ఉండాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తను రాజకీయాల్లో ఉన్నంత మాత్రన తన చుట్టూ పక్కాల వారికి ఆస్తులు వస్తే తన ప్రమేయం ఉందని చెప్పాడం హాస్యస్పాదంగా ఉందన్నారు. ఇరిగేషన్ కు సంబంధించిన భూమిని కబ్జా చేసి షెడ్డును నిర్మించారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలను కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం మాట్లాడడం జరిగిందన్నారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించడంతో వారికి ధన్యవాదలు చెప్పడం మంచి పనులు చేస్తున్నందుకు పొగడడం తన తప్పు అని ప్రశ్నించారు. దీన్ని సాకులగా చూపి తాను కాంగ్రెస్ లో చేరుతున్నట్లు దుష్ప్రచారం చేసే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల కోసం ఎల్లవేళ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని అన్నారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్కను కలవడంలో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేలుగా పదవులు సాగించిన రాంచంద్రారెడ్డి, వామన్‌రెడ్డిలు భౌతికంగా లేకపోయిన ఇప్పటికి వారంటే గౌరవం ఉందన్నారు. వారు ఎన్నడు కూడా చిల్లర రాజకీయాలు, వ్యక్తిగత దుషణాలు చేయలేదన్నారు. మరోసారి తనపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా పాయల్ శంకర్ హెచ్చరించారు. తాను అవినీతికి పాల్పడితే కాంగ్రెస్ అధికారంలో ఉందని, విచారణ జరిపించాలని సూచించారు. సమా వేశం లో పార్టీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, నాయకులు ఆది నాథ్, నగేష్, రత్నాకర్ రెడ్డి, రమేష్, వేణుగోపాల్, లాలా మున్నా, ఆకుల ప్రవీణ్, సోమరవి, జోగురవి, రాజేష్, రఘు పతి, శ్రీనివాస్, సుభాష్, దయాకర్, రాష్ట్రపాల్, బోయర్ విజయ్, భీంసేన రెడ్డి, రవి రెడ్డి, వేద వ్యాస్, మహేందర్ ఉన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

### ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దన్నూర్ (బి) గ్రామంలో యువకులు నిర్వహించిన అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపోటములను పక్కన పెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, శ్రీధర్ రెడ్డి, బాపురెడ్డి పాల్గొన్నారు.

## ఒడ్డే ఒబన్న జయంతి..

**నర్సాపూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
నర్సాపూర్(జి) మండల కేంద్రంలో శనివారం ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఎస్సై సాయి కిరణ్, మాజీ జెడ్పిటిసి రామయ్య, మాజీ ఎంపీపీ రమేష్, మాజీసర్పంచ్ రామ్ రెడ్డి పాల్గొన్నారు.



# మా బస్తీలో చెత్త డంప్ చేయొద్దు



**బెల్లంపల్లి, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణం గోల్ బంగ్లా బస్తీ లో చెత్త డంపింగ్ ను బస్తీ వాసులు అడ్డుకున్నారు. శనివారం చెత్త డంపింగ్ కోసం వచ్చిన వాహనాలను అడ్డుక్కున్నారు. కాలనీ సమీపంలోనే డంపింగ్ యార్డ్ వల్ల దుర్వాసన వెదజల్లుతున్నదని ప్రజలు వాపోయారు. అంతేకాకుండా చెత్త డంపింగ్ వల్ల సమాధులు కనుమరుగు అవుతున్నాయని, చెత్త వల్ల అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని ఆందోళనకారులు తెలిపారు. చెత్త డంపింగ్ వాహనాలను ప్రజలు అడ్డుకోవడంతో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఘటనా స్థలికి వెళ్లారు. డంపింగ్ చెత్తను తమ కాలనీలో వేయవద్దని అధికారకు విజ్ఞప్తి చేశారు. ఇకనుంచి ఇక్కడ చెత్తను డంపు చేస్తే మరింత ఆందోళన చేస్తామని హెచ్చరించారు. చేసేదేం లేక వారం రోజులు గడువు కావాలని మున్సిపల్ కమిషనర్ చెప్పడంతో ఆందోళనకారులు శాంతించారు.

# నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజా విక్రయాలు

## ఆదిలాబాద్‌లో రూ.50వేల విలువగల చైనా మాంజ సీజ్



**ఆదిలాబాద్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా వినియోగం చట్టరీత్య నేరమని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో చైనా మాంజాను విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సిబ్బంది సహకారంతో పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అశోక్ రోడ్‌లోని లక్ష్మీ సీజనల్ షాప్ లో ఓనర్ శ్రీనివాస్ వద్ద రూ. 50వేలు విలువచేసే నిషేధిత చైనా మాంజ లభ్యమైనట్టు తనపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దుకాణాల యజమానులకు వర్తక వ్యాపారులకు నిషేధిత చైనా మాంజాను విక్రయించినట్లయితే వారిపై నూతన చట్టం ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ప్రజా జీవన విధానానికి, పశువులకు ఆపదను కలిగించే చైనా మాంజా వినియోగం ప్రమాదకరమని తెలియజేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ సునీల్ రెండవ పట్టణ సీఐ కరుణాకర్ సిబ్బంది పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో ఘనంగా ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**నిర్మల్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
శనివారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు. వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంపంగి ప్రభాకర్ మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయిధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాథల్ని తెలిపిన వారిమవుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, సహాయ అధికారి సత్యనారాయణ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు ఖాలిక్, ఇతర అధికారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

**ఇచ్చోడ, జనవరి 11 (ప్రభాత సమాచారం)**



ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమూద్ ఖాన్ గుండెపోటుతో మృతి చెందారు. రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురవడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స కోసం చేరారు. చికిత్స పొందుతూ ఆయన శుక్రవారం రాత్రి మృతి చెం దారు. పార్టీలో ఓ క్రియాశీల నాయకుడిని కోల్పోయా మని నాయకులు, కార్యకర్తలు దిగ్భ్రాంతికి లోనవుతు న్నారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ఇచ్చోడలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ముగ్గుల పోటీలు



**ఆదిలాబాద్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
ప్రయాణీకులకు మరింత చెరువయ్యేల ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని ఆర్టీసీ డీఎం కల్పన అన్నారు. సం క్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం ఆర్టీసీ బస్టాండ్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రయాణీకులతో పాటు మహిళ ఉద్యోగులు, వారి పిల్లలు ఉత్సహంగా పాల్గొన్నారు. రంగురంగు ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. అనంతరం మొ దటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎం కల్పన మాట్లాడుతూ ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేయడంతో పాటు వారికి మరింత దగ్గర అయ్యేల వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగానే ఆర్టీసీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు.

- హైమన్ డార్ఫ్ దంపతుల సేవలు ఆదర్శనీయం..
- మహనీయులను మరువని గిరిజనులు
- గిరిజనుల అభ్యున్నతికి అధ్యయనం చేసిన డార్ఫ్
- మార్లవాయిలో ఘనంగా డార్ఫ్ వర్ధంతి
- డార్ఫ్- ఎలిజబెత్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం
- ఎంపీ గనేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

# చరిత్రపుటల్లో.. డార్ఫ్ దంపతులు







**జైనూర్ (మర్లవాయి), జనవరి 11 (ప్రభాత సమాచారం)**

ఆదివాసుల జీవన స్థితిగతులపై అధ్యయనం చేసి వారి బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయులు ప్రొఫశ్రీసర్ హైమన్ డార్ఫ్– బెట్టి ఎలిజిబెత్ అని, వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామంలో హైమన్ డార్ఫ్ – బెట్టి ఎలిజీబెత్ 38వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని, వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆనాడు ఆదివాసుల జీవనస్థితిగతులను అధ్యయనం చేసి ప్రత్యేక హక్కులు కల్పించడంలో హైమన్ డార్ఫ్ – బేట్టి ఎలిజబెత్ విశేష కృషి చేశారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 3 రద్దు చేయబడిందని, దీనివల్ల ఆదివాసీలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. ఆనాడు ఆదివాసి బెబ్బులి కుమ్రం భీం జల్ జంగల్ జమిన్ నినాదంతో పోరాడారని పేర్కొన్నారు. వారి పోరాటం వల్లే ఆదివాసీ బ్రతుకులు మారయన్నారు. ఆదివాసులను అన్ని రకాలుగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఆదివాసి సంఘాల పెద్దలతో సమావేశమై పలు విషయాలపై చర్చించిందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు విదేశాల్లో చదువుకోడానికి 100శాతం స్కాలర్ షిప్, ఆదివాసీ వీరుడు కొమరం భీం జయంతులు,వర్ధంతులను అధికారికంగా నిర్వహించడానికి ప్రభుత్వం ప్రత్యేక జీవోను విడుదల చేయనుందని తెలిపారు. గోండి భాషలో విద్యను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు అధ్యయనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి ఉద్యమాల్లో ఉద్యమకారులపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఎత్తివేయనుందన్నారు. ఆదివాసులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడు వారి జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని,రాష్ట్ర ప్రభుత్వం ఓ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా గోదా దేవి కల్యాణం

**పొన్కల్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రేండ్లగూడ గ్రామంలో ఉన్న శ్రీ సీతా రామ దేవాలయంలో గోదాదేవి రంగనాథుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అనంతం వేదపండితులు గోదాదేవి రంగనదులకు కళ్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నిరకాల ఏర్పాట్లు చేశారు. రేండ్లగూడ గ్రామానికి చెందిన ఉత్తమ సేవ అవార్డు గ్రహీత సాగర్ వరలక్ష్మి దంపతులు భక్తులకు భగవత్ గీత పుస్తకాలను అందజేశారు.

## పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నర్సాపూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

సైనిక్ గ్రూప్ ఆధ్వర్యంలో నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో స్థానిక కానిస్టేబుల్ చౌహాన్ కృష్ణ సౌజన్యంతో సైనిక్ ఉచిత పుస్తకాలను శనివారం మొదలు ఎమ్మెల్యే రామారావు పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉద్యోగాలు సాధించేందుకు సైనిక్ గ్రూప్ ఉచిత పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. పొందాలను కునేవారు 9492622956కు ఫోన్ చేయాలన్నారు.



# ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల పట్టణంలో రద్దీ ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ**



**నిర్మల్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల వెల్లడించారు. శనివారం పట్టణంలోని ఆయా కూడలిలో కలియతిరిగారు. పట్టణంలోని నిర్మల్ కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, మయూరి సర్కిల్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ తీరును పర్యవేక్షించారు. వాహన చోదకులను, పాదచరులను ట్రాఫిక్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అధికారులకు ట్రాఫిక్ నియంత్రణకు, క్రమబద్ధీకరణకు తీసుకోవలసిన పలు చర్యలను సూచించారు. ఈమె వెంట ఏఎస్పి రాజేష్ మీనా ,నిర్మల్ టౌన్ సిఐ తదితరులు ఉన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. నిర్మల్ పట్టణంలోని బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, మయూరి సర్కిల్‌తో పాటు పలు ప్రాంతాలో ట్రాఫిక్



నియంత్రణ చర్యలను పర్యవేక్షించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏఎస్పి రాజేష్ మీనా, నిర్మల్ టౌన్ సిఐ తదితరులున్నారు.

# రైతుల ఖాతాలలో రూ.166 కోట్ల 24 లక్షల జమ

**మంచిర్యాల అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 319 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 166 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 319 కొనుగోలు ,కేంద్రాల ద్వారా 1 లక్షా 18 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 41 వేల 132 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 12 వేల 127 మంది రైతుల ఖాతాలలో 166 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 29 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 314 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని, జిల్లాల కొనుగోలు ప్రక్రియ దాదాపు 99 శాతం పూర్తయిందని, రైతులు సంతోషంగా ఉన్నారన్నారు.



## ఇంద్రవెల్లి సన్‌షైన్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**ఉట్నూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ ఇంద్రవెల్లి సన్ షైన్ పాఠశాలల్లో విద్యార్థులకు సంక్రాతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.



## మాల సంఘం కార్యవర్గం



**పొన్కల్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల మాల కుల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారంమాల కులస్తుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాల సంఘం అధ్యక్షులుగా దాముఖ కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా కండ్లే శ్రావణ్ కుమార్, కోశాధికారిగా ఇసాక్, ఉపాధ్యక్షులుగా సంజీవ్, పవన్, ప్రభాకర్, గోపి, కార్యదర్శులుగా భోజనపు సురేందర్ భూమన్న స్వామి, రాజన్న, కార్యవర్గ సభ్యులుగా రాజన్న, ఎల్లయ్య, మంత్రి రాజు కండ్లే సతీష్ సలహాదారులుగా అక్కవతల దేవయ్య, సిటిమల్ల భరత్ కుమార్, పాత బాలరాజు, మేకల మాణిక్యం, జక్కుల సురేష్, అల్గనూరి పద్మారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## సేవాలాల్ మహారాజ్ దీక్ష భూమి
# ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నార్నూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దీక్ష భూమి జాతర మహెూత్సవ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంత్ శ్రీప్రేమ్ సింగ్ మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి ఏడాది ఎంతో భక్తిశ్రద్ధలతో బంజార సోదరులు ఈ జాతరను నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.అభివృద్ధి విషయంలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు వరుసలో ఉండి సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు. శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బంజారా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చైనా మాంజా నిషేధం



**పెంచికల్‌పేట, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా దుకాణదారులు అమ్మరాదని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కొమురయ్య హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని దుకాణాలను కనెక్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచిఉందని ఆయన అన్నారు. చైనా మాంజాతో నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయన్నారు. చైనా మాంజాను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే మాకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పత్తి కొనుగోళ్లు నిలిపివేత

**జైనూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
జైనూర్‌మార్కెట్ యార్డులో నాలుగు రోజుల పాటు పత్తి కొనుగోళ్లనిలిపివేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ శాఖ కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్ ఖాన్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రైతులు విషయాన్ని గమనించి సహకరించాలన్నారు. కొనుగోళ్ల ప్రారంభం తేదీ తెలియజేయడం జరుగుతుందన్నారు.

# యువకుడి ఆత్మహత్య

**తాండూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన ఉప్పట్ల బానేష్ (25) రేచిని రోడ్ రైల్వే స్టేషన్ సమీ పంలో శనివారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు బెల్లంపల్లి రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ తెలిపారు. బానేష్ సెంట్రింగ్ పని చేస్తూ వచ్చిన డబ్బులతో తాగుతూ తరచు ఇంట్లో గొడవ పడే వాడన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఒడ్డె ఓబన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అథితిగా పాల్గొని, ఒడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అణగారిన వర్గాల కోసం ఒడ్డె ఓబన్న చేసిన త్యాగం మరవలేనిదన్నారు.. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా అయన చేసిన పోరాటం స్ఫూర్తి నిస్తోందన్నారు. మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ వాయువులను పీల్చుకుంటున్నామని తెలిపారు. నేటి యువత ఒడ్డె ఓబన్నను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. వడ్డెర సంఘం భవన నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలి

**కాసిపేట, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
శనివారం నాడు మందమర్రి ఏరియా కాసిపేట -2వ గనిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు బియ్యాల వెంకటస్వామి సందర్శించారు. అనంతరం కార్మికులను కలిసి గనిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు అల్పాహారం చేసే క్యాంటీన్‌ను పరిశీలించారు. అనంతరం ఏఐటియుసి యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గని మేనేజర్ లక్ష్మీనారాయణను కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు... ఉత్పత్తిలో రక్షణకు ప్రధానమైన నాణ్యమైన బూట్లు, హ్యాండ్ గ్లౌజులు, డబుల్ స్టాప్ రేకులు, రావడం లేదని బ్యాంక్ హెడ్‌పైన ట్రాక్ మరమ్మత్తులు, స్కావెంజర్, రెస్ట్ హౌస్, ఫ్యాన్ హౌస్ పలు సమస్యల పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, బొద్దుల వెంకటేష్, కొండపల్లి నర్సయ్య, సుభాష్ చంద్రబోస్, కేతన్ జాహిద్, నీలయ, దేవులపల్లి, అంజాద్ ఖాన్, లింగమూర్తి, వేణుగోపాల్, సాగర్, రమేష్, అశోక్, గంప శీను, రత్నం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి
# యువతతోనే సాధ్యం

### తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు సాయి మోహన్

**ముథోల్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థ గత ఎన్నికలకు యువత సన్నద్ధం కావాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు సాయి మోహన్ అన్నారు. రాజకీయ ప్రలోభాలకు నాయకుల లొంగకుండా, మహనీయులను, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత అత్యధికంగా బరిలో నిలిచి, గ్రామాల అభివృద్ధి'యే యువతితో సాధ్యమవుతుందని అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరుస్తూ, తెలంగాణా తొలి, మలిదశ ఉద్యమం అనేది విద్యార్థి, నిరుద్యోగ యువత తోనే ఉప్పెనలా ఎగిసిపడి యావత్ తెలంగాణ సమాజాన్నే చైతన్యం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యువత పాత్ర అమోఘం, అద్భుతం అని గుర్తెరిగి తెలంగాణ మహనీయులను ఉద్యమాన్ని, స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజం లో అందరికి ఆదర్శంగా ఉంటూ, ఎలాంటి చెడు వ్యస నాలకు బానిస కాకుండా, రాజకీయ పార్టీల నాయకుల మాటలకు, వారి ప్రలోభాలకు లొంగకుండా, గ్రామాల అభివృద్ధి యువత తోనే సాధ్యం అవుతుందని అన్నారు. యువతి, యువకులు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేసి యువ శక్తి సత్తా ఏంటో నిరూపించుకోవాలని యువకులకు పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి రావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకునే అవకావశం ఉంటుందన్నారు.



# జాతర కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**పొన్కల్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం పొనకల్ శివారులో గల వీర్లగుట్టపై వెలసిన శ్రీ కేతేశ్వర కంకాలమ్మ జాతరకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈనెల 19న కేతేశ్వర జాతరకు తప్పకుండా హాజరు కావాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. జాతరకు తప్పకుండా వస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హామీ ఇచ్చారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఎమ్మెల్యే కోరారు. కరపత్రాలు విడుదల కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు చిలువేరి నర్సయ్య, పర్ల కనకయ్య, సంధ కృష్ణ, పిల్లి రవి, చిలువేరి సుధీర్ కుమార్‌లు ఉన్నారు.

# వైభవంగా పెర్సపెన్ ఊరేగింపు

**సిరికొండ, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని కోసు పటేల్ గూడలో కుమరం వంశీయుల పెర్సపెన్ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కుమరం వంశీయులు ప్రతి సంవత్సరం పుష్యమాసంలో పెర్సపెన్ ఆదివాసీ గిరిజన ఆనవాయితీగా సంస్కృతి సంప్రదాయంతో పెద్ద దేవుడు వేడుకను జరుపుకుంటారు. పెద్ద దేవుడు ఊరేగింపు జరుపుకొని మహిళలు నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం గ్రామ పొలిమేరలో దట్టమైన అడవిలో ఉన్న పెర్సపెన్ దేవుడికి గంగా స్నానం చేయించి తిరిగి కోసు పటేల్ గూడ గ్రామానికి చేరుకొని రాత్రి మహా పూజ కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక దూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ వేడుకలకు కుమరం వంశీయులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో కుమరం భీంరావ్, కటోడ కుమరం రావుజీ పటేల్, కుమరం సోనేరావ్ కటోడ, కుమరం కోసెరావ్ కటోడ, కుమరం జంగుబాపు దేవరి, కోరేగం వాగు మహాజన్, కుమరం యాదవ్ రావ్, కుమరం జనార్దన్ శివకుమార్, ఇస్రు, ఆత్మరం కుమరం వంశీయులు పాల్గొన్నారు.





# క్రీడలతో మానసికోల్లాసం

## నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**ఖానాపూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఖానాపూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 2025 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అసిస్టెంట్ పోలీస్ సూపరడెంట్ రాజేష్ మీనలు క్రికెట్ టోర్నమెంట్ క్రీడల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత క్రీడలో రాణించాలని, క్రీడలు యువతకు ఎంతో అందంగా ఉంటుందన్నారు. క్రీడలు స్నేహాభావం పెంపుకు తొడుపడుతుంది అని పేర్కొన్నారు. యువత చెడు మార్గములో నడువకుండా స్నేహ భావంతో నడువలని యువతకు సూచించారు. అనంతరం జిల్లా పోలీస్ ఎస్పీ జానకి షర్మిల క్రికెట్ బ్యాటింగ్ చేయగా, జిల్లా పోలీస్ ఏఎస్పీ రాజేష్ మీన బౌలింగ్ చేసి క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఖానాపూర్ సి.ఐ సైదారావు, ఎస్సై జి. రాహుల్, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంచిర్యాలలో ఆర్థో వైద్య శిబిరం




**మంచిర్యాల, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టచ్ హాస్పిటల్ లో ఆదివారం ఉచిత ఆర్థో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఈ శిబిరంలో ప్రఖ్యాత సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వంశీకృష్ణ మోకాలు, భుజం, మడమ, కీళ్ల నొప్పులు, ఎముకల అరుగుదలకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



**కాగజ్‌నగర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

కొము రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం పోలిస్ స్టేషన్ పరిధిలోని విలేజ్ నెంబర్ 5 గ్రామంలోని పలుచోట్ల శనివారం ఆబ్కారీ శాఖ అధికారులు మె రుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 150 వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, రెండు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, తయారు చేస్తున్న తలం గమడుగు గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మ హేందర్ తెలిపారు.

# మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలి



**ఆసిఫాబాద్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా వెనక బడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలో పాల్గొని చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ ఒడ్డే ఓబన్న ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లోని రాయలసీమలో రేనాడు ప్రాంతంలో 1816జనవరి 11న జన్మించాడన్నారు. ఉయ్యాల వాడ నరసింహారెడ్డికి ప్రధానఅనుచరుడిగా సంచార జాతులైన ఒడ్డెరలు, బోయలు, చెంచు జాతులకు నాయకత్వం వహిస్తూ నల్లమల్ల ప్రాంతంలో బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దౌర్జ న్యాలను ఎదుర్కొని తన జాతులను కాపాడుకున్న మహనీయుడని కొనియాడరు. కార్యక్రమంలో బీసీ సంక్షే మాధికారి సజీవన్, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, మాజీఎంపీపీ మల్లికా ర్జున్, వడ్డెర కుల సంఘాల ప్రతినిధులు కనకయ్య, హనుమంతు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పర్యటనతో స్పందించిన అధికారులు




**ఇచ్చోడ, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని పొచ్చర గ్రామంలో శనివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్య టించారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్ల పనులను వెంటనే పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి చరవాణిలో అధికారులతో మాట్లాడి తక్షణమే ఆరోగ్య ఉప కేంద్రములో పెండింగులో ఉన్న మరుగుదొడ్ల పనులను పూర్తి చేసి ఉప యోగంలోకి తేవాలని అదేశించారు. డీఈఈ స్పందించారు.

# పట్నం నుంచి పల్లెబాట

### పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు బారులు తీరిన జనం
### బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు కిటకిట - హైవేపై జంక్షన్లు జామ్
### జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పోలీసులు




**ఆదిలాబాద్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

మూడు రోజుల ముచ్చటైన సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రజలు పల్లెబాట పట్టారు. పాఠశాలలకు సెలవులు ఇవ్వ డంతో పిల్లా పాపలతో కలిసి శనివారం సొంతూళ్లకు ప్ర యాణమయ్యారు. దాంతో ఉదయం నుంచే రహదారులు రద్దీగా మారాయి. జాతీయ రహదారి పొడవునా జంక్షన్‌లన్నీ జామ్ అయ్యాయి. రైళ్లు నిండిపోయాయి. ఉమ్మడి జిల్లాలోని రైల్వే స్టేషన్‌ల నుంచి వందల సంఖ్యలో ప్రయాణికులు బస్టాండ్‌కు చేరడంతో బస్టాండ్ కిక్కిరిసిపోయింది. అసలే ఉచిత ప్రయాణం వల్ల మహిళలతో రద్దీగా ఉండే బస్సులు ఇప్పుడు పట్నం జనం, ఉమ్మడి జిల్లాలోని ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల నుంచి ఊళ్లకు వెళ్ళే జనాలతో నిండిపోతున్నాయి. మహారాష్ట్రకు సరిహద్దులో ఉండడంతో పాటు ఉమ్మడి జిల్లాలో విస్తరించిన హైవేపై వాహనాలు బారులు తీరాయి. దారి పొడవునా ఎక్కడ చిన్న జంక్షన్ ఉన్నా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఒక్కో జంక్షన్ దాటేందుకు కనీసం అరగంట సమయం పట్టడంతో హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వచ్చేందుకు మూడుగంటలపైనే అవుతోంది. పోలీసులు, ఎస్ఐలు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు శ్రమించాల్సి వస్తోంది. ఆదివారం రద్దీ మరింత పెరగనుంది.

**కళకళలాడుతున్న పల్లె లోగిళ్లు...**

ఉపాధి కోసం వలస వెళ్లిన వారు, ఉద్యోగం, చదువుల నిమిత్తం హైదరాబాద్, ఆదిలాబాద్, వంటి పట్టణాల్లో ఉన్న వారు పండగకు సొంతూళ్ళకు వస్తుండటంతో ఇన్నాళ్లు బోసిబోయిన పల్లెలు సంద డిగా మారుతున్నాయి. తాళాలు వేసిన ఇళ్లు తెరుచుకుంటున్నాయి.

**ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు...**

పండుగకు ప్రజలు అధిక సంఖ్యలో గ్రామాలకు వెళ్తుండటంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ పెరిగిందని, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఎస్పీ గౌస్ ఆలం చెప్పారు. ఆదివారం రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాతీయ రహదారిపై ఉన్న ఆయా స్టేషన్‌ల పరిధిలోని పోలీసులు ట్రాఫిక్ కట్టడికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై వాహనాల రద్దీని పరిశీలించి, పోలీసులకు తగిన సూచనలు చేశారు. నేడు, రేపు పోలీసులు అలర్ట్‌గా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# లైబ్రరీ ఎదుట అభ్యర్థుల ఆందోళన

**ఆదిలాబాద్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

లైబ్రరీ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గ్రంథాలయాన్ని మూసి వేశారని నిరుద్యోగ అభ్యర్థులు ఆరోపించారు. శనివారం లైబ్రరికి వచ్చిన పోటీ పరీక్షల అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. అధికారుల తీరుకు నిరసనగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు మాట్లాడుతూ.. గతంలో లైబ్రరీని సందర్శించిన కలెక్టర్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారన్నారు. కానీ ఇక్కడి అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా లైబ్రరీని మూసి వేయడంతో గ్రామాల నుంచి వచ్చిన అభ్యర్థులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఇక ముందు ఇలాంటి పొరపట్లు జరగకుండా చూడాలని కోరారు.



# పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

**పెంబి, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

భర్తవేధింపులు తాళ లేక పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మందపల్లి గ్రామంలో శనివారం చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెంబి మండల లోని మందపల్లి గ్రామానికి చెందిన తలారి దేవక్క (54) కూలీ పని చేస్తూ జీవితం సాగిస్తుండేది. భర్త మద్యం తాగుడికి బానిసై తరచును డబ్బులు అడిగే వాడు ఎంత చెప్పినా వినకపోవడంతో మనస్థాపానికి గురై (5) వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు తన ఇంట్లో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి పడిపోయి ఉండగా కుటుంబ సభ్యులు చూసి హుటా హుటిగా నిర్మల్ లోని దేవేందర్ రెడ్డి ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ కాస్త మెరుగుపడడంతో నిన్న సాయంత్రం తన అన్నయ్యు లతో దేవక్కని హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేసి ఇంటికి తీసుకొస్తుండగా సత్తెనపల్లి మార్గమధ్యలో సాయంత్రం చనిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపా రు. తన కొడుకు రాజన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని హన్మాండ్లు ఎగ్జెచ్ ఓ తెలిపారు.

# ముందస్తు కోడిపందెంరాయుళ్ల బైండోవర్

**కన్నెపల్లి, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎవరు కోడి పందాలు, జూదం, పేకాట ఇతర నిషేధిత క్రీడలను నిర్వహించ కుండా శనివారం ముందస్తు కోడి పందెం దారులను బైండోవరు చేసినట్లు కన్నెపల్లి ఎస్సై గంగారం తెలిపారు. మండలంలోని మెట్టుపల్లిలో కొంతమంది వ్య క్తులు గతంలో కోడిపందాలు నిర్వహించి పట్టుబడ్డ వారిని ముందస్తుగా బైండోవర్ చేశామని వారిలో చంద్రగిరి రాజేష్, కారం సంతోష్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.



# కుల,చేతి వృత్తులకు పీఎం విశ్వకర్మ

■ ఉపాధి కల్పిస్తున్న పథకం ■ రూ.1లక్ష నుంచి రూ.3లక్షల వరకు తక్షణ సహాయం ■ రూ5శాతం వడ్డీతో రుణం..
■ కులంతో సంబంధం లేకుండా పథకం అమలు ■ కేంద్ర ప్రభుత్వ సిఫారసుతో వర్తింపు

**ముథోల్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
వృత్తి నైపుణ్యం కలిగిన నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం 'విశ్వకర్మ యోజన' పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఎటువంటి షూరిటీలు లేకుండా నేరుగా లబ్ధిదారుడి ఖాతాల్లోకి జమచేసే ప్రక్రియ కొనసాగిస్తుంది. ఈ విధానం ప్రారంభమై ఏడాదిన్నర కావస్తుంది. లబ్ధిదారుని వృత్తిని ఆధారంగా చేసుకుని దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా వృత్తుల్లో శిక్షణ ఇచ్చి మరీ రుణం అందజేస్తుంది. దీంతో వారు ఉపాధి పొందవచ్చని పరిశ్రమల శాఖ అధికారులు చెబుతున్నారు. 4 సంవత్సరాలకు 5శాతం వడ్డీరేటుతో ప్రతి లబ్ధిదారునికి రూ.1లక్ష నుంచి రూ.3లక్షల వరకు రుణం అందించనున్నారు.

**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం..**
ఈ పథకం ముఖ్య ఉద్దేశం వృత్తి నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం. దీనినే పీఎం విశ్వకర్మ యోజన లేదా విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ అని కూడా పిలుస్తారు. ఈ పథకం ద్వారా రూ.1లక్ష నుంచి రూ.3లక్షల వరకు రుణం అందిస్తారు. ఈ రుణం అందించడానికి ఎలాంటి ఆంక్షలు లేకుడా లబ్ధిదారుడి ఖాతాలోకి నేరుగా వెళ్లే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. ఇది పూర్తిగా మినిస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్‌చే రూపొందించబడిన కేంద్ర ప్రభుత్వ పథకం. ఇది మార్కెట్ లింకేజ్ సపోర్ట్, స్కిల్ ట్రైనింగ్, నిర్దిష్ట ట్రేడ్‌లలో నిమగ్నమైన చేతి వృత్తుల వారికి, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహానికి కేటాయించబడిన స్కీం. దరఖాస్తు అనంతరం ధృవీకరణ జరిగాక వారు విశ్వకర్మలుగా గుర్తించబడి రుణం అందుకుంటారని అధికారులు తెలిపారు. పథకాన్ని 2023 సెప్టెంబరు 17న కేంద్రం అమలులోకి తీసుకువచ్చింది.

**అతి తక్కువ వడ్డీ..**
ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునే వారికి ప్రభుత్వం 1వ విడ తగా రూ.1లక్ష చెల్లిస్తుంది. దీనికి వడ్డీ రేటు 18నెలల్లో 5శాతం మాత్రమే చెల్లించాల్సి ఉంది. అలాగే రెండవ విడతగా రూ.2లక్షల వరకు ఇస్తుంది. ఈ డబ్బులు 30 నెలల వాయి దాలో చెల్లించవచ్చు. దీని కి కూడా 5 శాతం వడ్డీనే తీసుకుంటుంది. ఇలా విడతల వారీ గా రూ.3లక్షల వరకు రుణం తీసుకుని నాలుగే ళ్లలో కేవలం 5 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. పైగా స్కిల్ అప్‌గ్రేడే షన్, టూల్‌కిట్ ఇన్ సెంటివ్, క్రెడిట్ సపోర్ట్, మార్కెటింగ్ సపోర్ట్, డిజిటల్ లావాదే వీలకు ప్రోత్సాహం, పీఎం విశ్వకర్మ సర్టిఫికేట్, ఐడీ కార్డు అందజేస్తుంది. మొదటగా వారం రోజులు శిక్షణ ఇచ్చి అనంతరం 15రోజుల పాటు అధునాతన శిక్షణ కూడా ఇస్తుంది. ఈ శిక్షణా కాలంలో రోజుకు రూ.500 కూడా చెల్లిస్తుంది. అనంతరం వారికి సర్టిఫికెట్లు అందజేసి రుణం వారి ఖాతాల్లోకి జమచేస్తుంది.

**దరఖాస్తు విధానం ఇలా..**
చెక్క ఆధారిత పరిశ్రమ కోసం పనిచేసే సుతారి ఇనుము, మెటల్‌బేస్డ్, స్టోన్ బేస్డ్ వాటి కోసం పనిచేసే కవచుడు, కమ్మరి, హామర్, టూల్‌కిట్ మేకర్, తాళం చేసేవారు, శిల్పి, స్టోన్ బ్రేకర్, అలాగే గోల్డ్ స్మిత్, చెప్పులు కుట్టేవారు, తట్టలు, బుట్టలు అల్లేవారు, బార్బర్, గార్లాండ్ మేకర్, వాషర్‌మెన్ (దోభీ), దర్జీ, ఫిషింగ్ నెట్ మేకర్, కొయిర్‌నేత తదితర వాటిలో నైపుణ్యం గల వారు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. వీటితో దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్‌కార్డు, మొబైల్‌నెంబర్, బ్యాంకు ఖాతా వివరాలు, రేషన్‌కార్డు కలిగి ఉండాలి.

## కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలిగా కృష్ణవేణి

**నిర్మల్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలిగా అల్లూరి కృష్ణవేణిని నియమించినట్లు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని కృష్ణవేణికి అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృష్ణవేణికి శుభాకాంక్షలు తెలిపారు.



## ఓబన్న విరోచిత పోరాటం భావితరాలకు చాటి చెప్పాలి

**ఆదిలాబాద్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం భావితరాలకు చాటి చెప్పాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజలింగు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓబన్న 1840 సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టిన భూమి శిస్తు విధానం వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీశారు. ఈ ఉద్యమానికి ఓబన్న చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతులను సంచార జాతుల వారితో సుమారు పదివేల మందిని కూడగట్టి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పేద రైతుల పక్షాన నిలబడి విరోచిత పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వాలీబాల్ పోటీలు ప్రారంభం

**వేమనపల్లి, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
వేమనపల్లి మండల కేంద్రంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోలి వేణు మాధవ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడుదోవ పట్టకుండా క్రీడలను ప్రతిరోజు సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుబిడే మధుకర్, నాయకులు వెంకటేశం, లక్ష్మీకాంత్, రాజలింగం పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శ



**జైనూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ.మృతి చెందిన జుగ్నక్ రాజేశ్వరితో పాటు మెస్రం మారుతీ కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. జుగ్నక్ రాజేశ్వరి కుటుంబ సభ్యులకు 10 వేలు అదే విధంగా మెస్రం మారుతీ కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలను తనవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

## వంతెన నిర్మాణ అనుమతిపత్రాలు అందజేత

**చింతలమానేపల్లి, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
గ్రామాల అభివృద్ధే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. మండలంలోని దిందా వంతెన నిర్మాణానికి అనుమతి మంజూరైన సందర్భంగా దిందా గ్రామస్తులకు ఎమ్మెల్సీ అనుమతి పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ దిందా కేతిని గ్రామాల మధ్య వాగుపై వంతెన లేక స్థానికులు ఏళ్లుగా ఇబ్బందులు పడ్డారన్నారు. త్వరలో వంతెన నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. వంతెన నిర్మాణంతో గ్రామస్తుల సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, మాజీ ఎంపీపీలు



నానయ్య, విశ్వనాథ్, నాయకులు శ్రీవర్ధన్, ఉమా మహేశ్, నారాయణ, అర్షద్, ప్రకాశ్, సురేశ్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం..

**బెల్లంపల్లి, జనవరి 11 (ప్రభాత సమాచారం)**
క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి పేర్కొన్నారు. మండలంలోని బూధఖుర్ధు గ్రామంలో కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. విజేతగా ఇంది రానగర్ జట్టు, రన్నరప్‌గా తాండూర్ సహన ట్రేడర్స్ దక్కించుకుంది.



## ఉమ్మడి జిల్లాలో బీజేపీ ఎమ్మెల్సీ స్థానానికి దక్కని టికెట్

### టికెట్ వస్తుందన్న నమ్మకంతో విస్తృతంగా ప్రచారం చేసిన వెరబెల్లికి నిరాశ

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్-నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టికెట్ ఆశించిన బీజేపీ నాయకులకు నిరాశే ఎదురైంది. రాష్ట్రంలో జరగనున్న రెండు టీచర్, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఆ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎవరికీ అవకాశం దక్కలేదు. గత కొన్ని రోజులుగా తనకే టికెట్ వస్తుందనే ధీమాతో మంచిర్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావు ఉండగా నిరాశే మిగిలింది. ఇప్పటికే ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పర్యటించి అనేక కార్యక్రమాలు చేపట్టారు. యువతతో కార్యకలాపాలు చేపడుతూ పట్టభద్రుల స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపారు. కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి తన అభ్యర్థిత్వాన్ని విన్నవించారు. రూ.లక్షలు ఖర్చు చేసి పట్టభద్రులకు అవగాహన, యువతను ఓటర్లుగా నమోదు చేయించారు. పార్టీ నుంచి తనకు అవకాశం ఉంటుందనే నమ్మకంతో విస్తృతంగా ప్రచారం చేశారు. పెద్దఎత్తున యువకులను ఓటర్లుగా నమోదు చేయించారు. 'వెరబెల్లి' విన్నపాన్ని పార్టీ పక్కనబెట్టడంతో ఆయన అనుచరులు నిరాశకు గురయ్యారు. ఆయనను కాదని సంగారెడ్డి జిల్లాకు చెందిన సి.అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని పట్టభద్రుల స్థానానికి ఖరారు చేసింది. టికెట్ ఆశించి భంగపడిన 'వెరబెల్లి'కి భవిష్యత్‌లో మెరుగైన అవకాశాలు కల్పిస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చినట్లు తెలిసింది. కాగా, ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గటిక క్రాంతికుమార్ కూడా ప్రయత్నాలు చేశారు. సీనియర్ నాయకుడు లక్ష్మణ్‌ను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీకి అవకాశం కల్పించాలని విన్నవించారు.



# నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని రైతుల ధర్నా

కుబీర్-భైంసా రహదారిపై బైఠాయింపు

**కుభీర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్స్టేషన్ ముందు శనివారం రైతులు వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ధర్నాకు దిగారు. కుబీర్ భైంసా రహదారిపై బైఠాయించారు. దీంతో వాహనాల రాక పోకలు ఇరువైపులా నిలిచిపోయాయి. విద్యుత్ సిబ్బంది పనితీరుపై వ్యతిరేకంగారైతులు నినాదాలు చేశారు. లైన్ వేయాలన్నా లైను తీయాలన్నా ప్రతిదానికి పైసలే అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది ఎవరు స్థానికంగా ఉండడం లేదని ప్రమాదాలు జరిగితే ఎవరికీ చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను చెప్పుకోవడానికి ఫోన్ చేసిన స్పందించారని మండిపడ్డారు. పైనుండి మెసేజ్ వస్తానే వ్యవసాయానికి కరెంటు సరఫరా చేస్తాయి మని విద్యుత్ శాఖ ఆదిత్యనాథ్ తెలుపగా, పంటకు నీళ్లు పారివ్వడాకీ కూలీగా పెట్టుకున్న రైతు పరిస్థితి ఏం టినీ వాపోయారు. విద్యుత్ వినియోగం ఎక్కువ కావడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఇతర సబ్ స్టేషన్ లో నుంచి విద్యుత్ సరఫరా చేయించి సమస్య పరిష్కరిస్తు న్నామన్నారు ఏఈ తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని, విద్యుత్ సిబ్బంది స్థానికంగా ఉండాలని, చేతివాటం ప్రదర్శించే తాత్కాలిక సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, రైతు ఫోన్ చేసిన మా సమస్యను విని మీ సమస్య చెప్పాలని రైతులు డిమాండ్



చేశారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఏఈ ఆదిత్యనాథ్ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఎస్ఐ పి. రవీందర్ చర్యలు తీసుకున్నారు.



## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**పెంచికల్‌పేట, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కమ్మర్‌గాం గ్రామానికి చెందిన వృద్ధులకుదుప్పట్లను అటవీశాఖ అధికారులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో గమనించిన అటవీ శాఖ అధికారులు 20 మందికి దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ జగన్మోహన్ ఎఫ్‌బిఓ విజయలక్ష్మి మాజీ సర్పంచ్ మధునయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు భోగి మంటలు

**రామకృష్ణాపూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

రామకృష్ణాపూర్ పట్టణంలో భోగి పండుగను క్రీడాకారులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సింగరేణి ఠాగూర్ క్రీడా మైదానం ఖేలో ఇం డియా అండర్ 13 బాలికల ఫ్రూట్ బాల్ చాంపియన్ పోటీలు జరుగుతున్న క్రమంలో శనివారం రాత్రి మైదానంలో ముందస్తు సంక్రాంతి భోగి మంటలను వెలిగించారు. అనంతరం భోగి మంటలు వేసి క్రీడాకారులు ఉత్సాహంగా పాలొని ఆటపాటల నడుమ నృత్యాలు చేశారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ నలుగురికి తీవ్ర గాయాలు

**బెజ్జూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలంలోని సలగుపల్లి ఎక్స్ రోడ్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి శనివారం లంబాడిగూడ గ్రామానికి చెందిన సపావత్ రాజు, శోభారాణి దంపతులు ద్విచక్ర వాహనంపై సులుగుపల్లి వైపు పత్తి చేనుకు వెళ్తుండగా, కాగజ్నగర్ మండలంలోని గువ్వలగూడ గ్రామానికి చెందిన సనత్ దాస్ బెజ్జూర్ కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న కూతురు సంగీత దాసును ఇంటికి తీసుకువెళుతున్న క్రమంలో సలుగుపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఇందులో రాజు, సనత్ దాసులకు తీవ్ర గాయాలు కావటంతో కాగజ్‌నగర్ పట్టణానికి తరలించగా, అక్కడి నుంచి కరీంనగర్ పట్టణానికి తరలించారు. మిగతా ఇద్దరికీ స్వల్పంగా గాయాలయ్యాయి.

## బ్యాండ్ బాజాలతో కాంగ్రెస్‌లో చేరిన ఆదిలాబాద్ ఆటో వాలలు



**ఆదిలాబాద్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా జనతా ఆటో యునియన్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఖీజార్ పాషా, నుస్రత్ ఖాన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముందుగా పట్టణంలోని డైట్ మైదానంలో అందరు గుమ్మిగూడి తమ తమ ఆటోలతో ప్రజాభవన్ కు చేరుకొని శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజాని పాల్గొన్నారు.

## అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు ఒడ్డే ఓబన్న



**మంచిర్యాల, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

సంచార జాతుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు ఒడ్డే ఓబన్న అని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడ్డే ఓబన్న 218 వ జయంతి కార్యక్రమంలో పాల్గొని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నేరటి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, వడ్డెర కుల సంఘాల ప్రతినిధులతో కలిసి ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ మహనీయుల చరిత్రను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఒడ్డే ఓబన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమలో రేనాడు ప్రాంతంలో 1816 సంవత్సరం జనవరి 11వ తేదీన జన్మించి, 18 వ శతాబ్దంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా సంచార జాతులకు నాయకత్వం వహించాడని, గెరిల్లా యుద్ధ పద్ధతిలో పోరాడాడని, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దౌర్జన్యాలను ఎదుర్కొని తన జాతులను కాపాడుకున్న మహనీయుడు అని కొనియాడారు. ప్రభుత్వం ఓబన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



**నెన్నెల, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

నెన్నెల మండలం కేంద్రంలో నిర్మాణం చేపడుతున్న రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పరిశీలించారు. కృష్ణపల్లి రోడ్డు చౌరస్తా నుంచి కోనంపేట రోడ్డు చౌరస్తా వరకు సీసీ రోడ్డు పనులను ఇటీవల ఎమ్మెల్యే వినోద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వారం రోజులుగా సాగుతున్న పనులను పరిశీలిస్తున్నారు.

## అక్రమ నిర్మాణం పనులను అడ్డుకున్న నాయకులు

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 11 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన గల నీటిపారుదల శాఖకు సంబంధించిన స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఘటనా స్థలానికి చేరుకొని ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్నారని తెలుసుకొని నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా అధి కారులు వచ్చి నిర్మాణ పనులను నిలిపివేశారు. ఈ విషయమై డి. ఈ భీమ్ రావు, జే. ఈ ప్రకాష్ మాట్లాడుతూ తమకు ఎటువంటి సమాచారం లేకుండా ఈ నిర్మాణం చేపట్టారని ఈ నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్మాణాన్ని అడ్డుకున్న వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొర్ల రాజు యాదవ్, పసుల చంటి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నీ

**బెల్లంపల్లి, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి చిన్నబూదలో కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ముగిసింది. ఐదు రోజులుగా 16 జట్లతో క్రికెట్ పోటీలు కాశిరెడ్డి పల్లి గ్రౌండ్‌లో రసవత్తరంగా సాగాయి. శనివారం విజేతలకు బహుమతుల ప్రధానం జరిగింది. మొదటి స్థానంలో నిలిచిన ఇందిరానగర్ కేపీఎల్ జట్టు, రన్నర్‌గా నిలిచిన తాందూర్ సహన ట్రేడర్స్ టీమ్ లకు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ నాతరి స్వామి, బెల్లంపల్లి రూరల్ సీఐ అపలొద్దీన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మెడికేర్ మల్టీ స్పెషాలిటీ యజమాని డాక్టర్ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా గ్రంధా లయ చైర్మన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకత్వ బోధకుడు

### నేడు స్వామి వివేకానంద జయంతి

ఈ శరీరమేమైనమేమి జనులకు పదునైదువందల సంవత్సరముల పర్యంతం సరిపోవు సందేశము నొసగియున్నాను, సమస్త శక్తి మీలోనే వుంది. లేవండి.. మేల్కోండి..! మీ ఆశయం సిద్ధించే వరకు అవిశ్రాంతంగా పోరాడండి..! అంటూ నిద్రాణమైన బానిసత్వంలో వున్న మన దేశానికి, నేటి ఆధునిక యువతరానికి ప్రేరణ, అనంత ఉత్సాహాన్ని, వ్యక్తిత్వ వికాసపు పాఠాలను అందించి మన భారతీయ ప్రాచీన ఔన్నత్యాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన భారతీయ ఆత్మ స్వామి వివేకానంద. ఎందరో మహానుభావులను ప్రభావితం చేసిన అనంత శక్తి స్వరూపం వివేకానంద.

**భగవంతునితో ప్రత్యక్ష అనుభవం కావాలని..**

కేవలం 39 సంవత్సరాలు మాత్రమే జీవించిన వివేకానంద వేదాంత, యోగ, తత్వశాస్త్రాలతో పాటు వివిధ మత గ్రంధాలు, విజ్ఞాన శాస్త్రంలోని నూతన పోకడలను సైతం అధ్యయనం చేసి, శోధించి, తన బోధనలతో సమాజంపై అత్యంత ప్రభావం చూపారు. ఆయన ఉన్నత కుటుంబంలో పుట్టినప్పటికీ చిన్నప్పటి నుంచే పేదల పట్ల సేవాభావం, పెద్దల పట్ల వినయ విధేయత ప్రదర్శించేవారు. భగవంతునితో ప్రత్యక్ష అనుభవం కావాలని నిరంతరం తపించిన నరేంద్రుని జీవితంలో రామకృష్ణ పరమహంస రావడంతో ఎన్నో మలుపులు, చరిత్రలో మెరుపులు వచ్చాయి. మన దేశాన్ని ఆకలి, అజ్ఞానం నుంచి కాపాడి యావత్ ప్రపంచానికి వేలాది సంవత్సరాల మన సంస్కృతి సాంప్రదాయాలు, విభిన్న భాషలు, విభిన్న మతాల జీవన విధానాలలోని ఏకత్వాన్ని చాటి చెప్పాలనే గురుతర బాధ్యతను వివేకానందకు ఇచ్చారు. తన గురువు ఆశయాన్ని నిలబెట్టాలనే సంకల్పం బలంగా వున్న సందర్భంలోనే తన తండ్రి చనిపోయి కుటుంబం మొత్తాన్ని పేదరికం వరించింది. కుటుంబం కోసం కొన్నాళ్లు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారు. ఆ తరుణంలోనే రామకృష్ణ తన ఆధ్యాత్మిక శక్తులన్నింటిని వివేకానందకు ధారపోసి అస్తమించారు. తన గురువు చెప్పిన భారతీయ పునర్ వైభవం గురించి తన బోధనలతో దేశంలో ప్రభావితం చేశాక, మనం స్వాతంత్ర్యం సాధించాలని దేశ ప్రజలకు ఉద్బోధించి, ప్రపంచానికి చెప్పడానికి విరాళాలు స్వీకరించి ప్రపంచ సర్వమత సభలో ప్రసంగించడానికి అమెరికా వెళ్ళారు. అక్కడ మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా అనగానే సభికుల నుంచి విశేష స్పందన లభించింది. మనలోని సోదరత్వపు మానవత్వానికి యావత్ ప్రపంచం సెల్యూట్ చేసింది. అలా తన బాధ్యతను సంపూర్ణంగా నిర్వర్తించి స్వదేశానికి వచ్చాక 1897లో రామకృష్ణ మఠం స్థాపించారు. ఈ మఠం నేటికీ ఎన్నో సామాజిక, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించింది. మన భారత ప్రభుత్వం 1985 నుంచి ప్రతి సంవత్సరం వివేకానందా జన్మదినమైన జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగాఎన్నోప్రత్యేక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తుంది.

**మానవాళికి సహాయం చేయండి!**

ఆన్ లైన్ సాక్షిగా ఆధునికతతో పరుగులు పెడుతూ పర్యావరణం, మతాధిపత్యం, పేదరికం, యుద్ధ వాతావరణం వంటి పలు సమస్యలతో సతమతమవుతున్న నేటి ప్రపంచానికి వివేకానంద చెప్పిన సందేశాలే పరిష్కారాలు..సిద్ధాంతాలు, పిడివాదాలు, సాంప్రదాయాలు, దేవాలయాలు మున్నగు వాటి గురించి ఆలోచించకు. ఆధ్యాత్మిక శక్తిని సముపార్జించండి. ఇతర ధర్మాలను నిందించవద్దు. ప్రతి మతంలోను, ప్రతి సిద్ధాంతంలోను ఎంతోకొంత మంచి ఉంటుంది. సర్వమతాలలోని ఏకత్వాన్ని దర్శించండి. మానవాళికి సాయం చేయండి. ఆకలితో ఉన్నవాడికి వేదాంత బోధనలు ఎందుకు పట్టెడన్నం చాలు అంటారు వివేకానంద. అందుకే నేటి భారతం వివేకానంద వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆకలి చావులు లేని అభివృద్ధి భారతంలో నిర్మాతలమై యావత్ ప్రపంచానికి మన గొప్పతనాన్ని చాటి చెబుదాం. విశ్వగురువుగా రామకృష్ణ, వివేకానంద శిష్యులుగా మన పునర్ వైభవాన్ని శతకోటి తారల తళుకుల మధ్య సగర్వంగా మన జాతీయ త్రివర్ణ పతాకపు స్ఫూర్తినందిద్దాం.

# పదపదవే వయ్యారి గాలిపటమా..!





- పతంగులను ఎగురవేసేందుకు ఆసక్తి చూపుతున్న యువత
- సంక్రాంతి అంటేనే పతంగుల పండుగ
- కుటుంబ సమేతంగా గాలిపటాల ఎగురవేత
- మార్కెట్‌లో అందుబాటులోకి వివిధ రకాల గాలిపటాలు
- అందమైన ఆకృతులు,
- ఆకర్షణీయమైన రంగులు
- పెరిగిన పతంగులు, ధారం ధరలు
- చైనా మాంజా నిషేధం

**పిల్లలు, యువకులు సరదాగా ఎగరేసుకునే గాలిపటం.. ఓ పండుగ వేళ జరిగే సంబురాల్లో చోటుదక్కించుకోవడం గమనార్హం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జరిగే సంక్రాంతి రోజుల్లో పతంగులను ఎగురవేయడం ఆనవాయితీగా వస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఆదోక కళారూపాన్ని సంతరించకుంది. కొన్ని గాలిపటాలు పోటీల కోసం వివిధ డిజైన్లలో ఆకర్షణీయంగా తయారు చేస్తారు. అధిక శక్తిమంతమైన గాలిపటాలుగా కూడా కొన్నింటిని తయారుచేస్తారు. ఇటువంటి వాటిని సర్ఫింగ్, బోర్డింగ్ /బుగ్గీయింగ్ వంటి క్రీడల్లో ఉపయోగిస్తున్నారు. కొన్ని చోట్ల పోటీలు కూడా జరుగుతుంటాయి.. అటువంటి గాలిపటం విశేషాలు.**



గాలిపటం/ పతంగిని ఇంగ్లీషులో కైట్ అంటారు. అయితే కైట్‌కు... గాలిపటం సహా మొనగాడు, అవినీతి చర్య, మోసపు చర్య అనే అర్థాలు కూడా ఉన్నాయి.

గాలిపటాన్ని ఎక్కువగా సరదాకోసమే ఎగురవేస్తారు. గాలిపటం ఎగరడానికి ముఖ్యంగా దారంలోని బలం(టెన్షన్) ప్రధాన కారణం. పటం ఎగరడానికి అవసరమైన లిఫ్టు గాలి ద్వారానే లభిస్తుంది. గాలిపటం డిజైన్ కారణంగా గాలిపటం పైభాగంలో తక్కువ ఒత్తిడి..కింది భాగంలో ఎక్కువ ఒత్తిడి కలిగి ఎగరగలుగుతుంది. ఇదే మూల సూత్రం గాలి వీచే దిక్కుగా ముందుకు పోవడానికి తోడ్పడుతుంది. ఈ రెండు బలాలకు దారం లేదా దారాల్లోని బలం వ్యతిరేక దిశలో పనిచేసి గాలిపటాన్ని నియంత్రిస్తుంది. ఇదే సూత్రం పంతంగిని నిలకడగా ఎగురవేసేందుకూ దోహదపడుతుంది. గాలిపటాన్ని పరుగెడుతూ... పడవలేదా... కదిలే వాహనాలపై నుండి కూడా ఎగురవేయవచ్చు. గాలిపటాలు సామాన్యంగా గాలికంటేబరువైనవి. అయితేకొన్ని రకాలు గాలికంటే తేలికైనవి కూడా తయారు చేస్తారు. వీటిని హెలికైట్స్ అంటారు. ఇవి వేచేగాలి లేకుండా కూడా ఎగురుతాయి. దీనిలో హీలియం బెలూన్ ఉపయోగిస్తారు.

### తయారుచేసే విధానం...

గాలిలో ఎగరడానికి అనువైన కాగితం అవసరం. పట్టు, సిల్కు వస్త్రముతో కూడా చేయవచ్చు. కొటి లేదా రెండు వెదురు లేదా కొబ్బరి ఈనెల వంటి పెల్లలను తెరచాప ఆధారాల లాగా అమర్చి కాగితాన్ని అతికించి పుల్ల మద్యలో దారం(సూత్రం) కడితే గాలి పటం తయారు అవుతుంది. గాలిలో నియంత్రణ కలిగి ఉండడానికి తోకను కూడా అమరుస్తుంటారు. సాంప్రదాయకంగా గాలిపటాల్లో కొబ్బరి ఈనె, వెదురు బద్ద లేదా మరేదైనా తేలికగా ఉండి.. వంగే గుణం ఉండే పుల్లలను ఆధారాలుగా...కాగితాన్ని ఎగిరేందుకు తోడ్పడే తెరలాగా వాడతారు. అయితే

**గుజరాత్‌లో అంతర్జాతీయ గాలిపటాల పండుగ నిర్వహిస్తారు.**

నవీన పద్ధతుల్లో గాలి పటాలని ఉలిపిరి పొరలవంటి (ఫాయిల్)తెరలను ఉపయోగించి ఏవిధమైన ఆధారాలు లేకుండానే తయారు చేస్తున్నారు. కొన్ని సార్లు తెరలకి ఆకర్షణీయమైన ఫైబర్-గ్లాస్( కృత్రిమమైన నారతో తయారుచేసే గాజు) కార్బన్-నార లాంటి వాటిని తెరలుగా, డెర్కాన్ లేదా డైనిమా లాంటి కృత్రిమ పదార్థాలను కూడా ఆధారాలుగా వాడుతున్నారు. గాలిపటాలను మా మూలు దారం లేదా ట్వియిన్ దారంతో ఎగరవేస్తారు. కొన్ని సార్లు వేరే గాలిపటాల దారాలను తెంచడం కోం గాజు పిండిని దారానికి పూస్తుం టారు. గాలిపాలని అనేక ఆకారాల్లో తయారు చేయవచ్చు. ఇప్పుడు ఆధునిక పద్ధతుల్లో ఎటువంటి ఆధారాలూ లేకుండానే తయారు చేస్తున్నా రు. అయితే మామూలుగా పిల్లలు ఆడుకునే గాలిపటాలు చతురస్రం, డైమండ్ ఆకారాల్లోనే ఎక్కువగా ఉంటాయి. చిన్న పిల్లలు తమకు తాముగా తయారుచేసుకోవాలనే కుతూహలంతో ఇళ్లలో ఉండే పేపర్లు, వార్తా పత్రికలను ఉపయోగించి తయారు చేయడం చూస్తూనే ఉంటాం.

### చిన్న చిన్న ప్రమాదాలు...

గాలిపటాల ద్వారా చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరుగుతుంటాయి. ఎక్కువగా గాజుపొడితో తయారుచేసే మాంజా (దారం) ఆధారంగా జరుగుతుంటాయి. దీంతో ఎగురవేస్తున్న వ్యక్తి వేళ్లు కోసుకుపోయే ప్రమాదం ఉంది. దీన్ని నివారించాలంటే.. ఎగురవేస్తున్న సమయంలో రెండు చేతులకు రక్షణ తొడుగు(గ్లౌజ్)ను ఉపయోగించాలి. రహదారి పక్కన తెగిపడిన గాలిపటం దారం కారణంగా ప్రమాదాలు జరుగుతాయి. మేడ పై భాగం నుంచి గాలిపటాలు ఎగురవేస్తున్న సందర్భాల్లో తగిన జాగ్రతత్తలు తీసుకోవాలి. లేకుంటే కిందపడే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో గాలిపటం ఎగరేస్తున్నప్పుడు తగిగానున్న దారం విద్యుత్ తీగలకు ఆనుకుంటే ఎగరేస్తున్న వ్యక్తి విద్యుద్ఘాతానికి గురయ్యే అవకాశం ఉంది.

### చెన్నైలో ఎగరేస్తే.. జైలుకే

చెన్నైలో గాలిపటాలు ఎగరేస్తే జైల్లో పెడతారు. అక్కడి పోలీసులు ప్రవేశపెట్టిన కొత్త నిబంధన ప్రకారం అక్కడ గాలిపటాలు ఎగరేయడం నేరం. గాలిపటాలను ఎగరేయడానికి ఉపయోగించే దారాని (మంజా)కి గాజు పెంకులతో తయారు చేసిన పొడి పూస్తారు. దీంతో దారం చాలా పదునుగా మారుతుంది. మాంజాతో గాలిపటాలు ఎగరేస్తే.. వేయి రూపాయలు జరిమానా.. లేదా మూడు నెలల జైలు శిక్ష విధిస్తారు. కొన్నేళ్ల క్రితం చెన్నైలో మాంజా కారణంగా గాయపడిన ఓ బాలుడు చనిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.











# ఆ పనైనా మానేస్తారు కానీ.. సినిమాలు చూడటం మానరు

## {రాశిఖన్నా}

'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.



# ఆ ఊరి అమ్మాయితోనే ప్రభాస్ పెళ్లి

ఆసక్తిగా మారిన రాంచరణ్ కామెంట్

టాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ ఎవరైనా ఉన్నారంటే.. అది మన డార్లింగ్ రెబల్ స్టార్ ప్రభాస్ మాత్రమే. ఆయన పెళ్లి కోసం ఒక్క తెలుగు రాష్ట్రాలే కాదు.. దేశమంతా ఎదురుచూస్తోంది. ప్రపంచంలోని ఫ్యాన్స్ కూడా ప్రభాస్ పెళ్లి ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. అయితే ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్‌ను రెబల్ స్టార్ పెళ్లాడుతారని అనేక వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటి వరకు అలాందేమీ జరగలేదు. ఓ రెండేండ్ల క్రితం భీమవరానికి చెందిన రాజుల అమ్మాయిని పెళ్లాడుతారని వార్తలు షికారు చేశాయి. ఈ వార్తలు కూడా గాసిప్‌గానే మిగిలిపోయాయి. ఇప్పుడు మళ్లీ ప్రభాస్ పెళ్లిపై వార్తలు షికారు చేస్తున్నాయి. ప్రభాస్ పెళ్లిపై మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హింట్ చేశారు. 'గేమ్ ఛేంజర్' సినిమా ప్రమోషన్స్ కోసం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. బాలకృష్ణ 'అన్ స్టాపబుల్' షోలో ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. బాలయ్య.. ప్రభాస్ పెళ్లి గురించి ప్రస్తావన తీసుకురాగా ప్రభాస్ ఫ్యాన్స్‌కు తీపి కబురు అందించారు. అవును.. షోలో ప్రభాస్ ఏ ఊరి అమ్మాయిని పెళ్లి చేసుకోనున్నాడో చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ అమ్మాయి ఎవరో కాదు.. పదహారు అణాల తెలుగు అమ్మాయి. పశ్చిమ గోదావరి జిల్లా గణపవరంకు చెందిన అమ్మాయిని ప్రభాస్ పెళ్లాడబోతున్నట్లు చరణ్ వెల్లడిరచినట్లు సమాచారం. దీంతో ఈ వార్తలు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయి. కాగా, ప్రభాస్ ఫ్యాన్స్ ఈ వార్త నిజం కావాలని గట్టిగా కోరుకుంటున్నారు. త్వరలోనే ప్రభాస్‌ను పెళ్లిపీటలపై చూడాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



# దూసుకుపోతున్న గేమ్‌ఛేంజర్

## మొదటిరోజే రూ.186 కోట్లకు పైగా వసూళ్లు

రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్‌ఆర్‌ఆర్ (రూ.223 కోట్లు), బాహుబలి 2(రూ.214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

### ఇంటికి వచ్చిన అభిమానులకు భోజనం పెట్టిన రామ్‌చరణ్

అయితే ఈ సినిమా ఇంతటి విజయం సాధించిన సందర్భంగా మెగా అభిమానులంతా కలిసి రామ్ చరణ్ ఇంటికి పోటెత్తారు. అభిమానుల రాకతో మెగా కంపౌండ్ మొత్తం సందడి సందడిగా మారింది. రామ్ చరణ్ కూడా తన భవనం పైన నుంచి అభిమానులను పలకరించాడు. అయితే ఎంతోదూరం నుంచి వచ్చిన అభిమానుల కోసం రామ్ చరణ్ భోజనం ఏర్పాటు చేశాడు. అభిమానులకు ఏం కావాలో దగ్గరుండి చూసుకోమని రామ్ చరణ్ తన సిబ్బందికి చెప్పినట్లు తెలుస్తుంది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# మోకాళ్ల మీద తిరుమల మెట్లు ఎక్కిన నందినిరాయ్

బిగ్‌బాస్ ఫేం నందినిరాయ్ మోకాళ్ళ మీద తిరుమల మెట్లు ఎక్కి దైవ దర్శనం చేసుకుంది. నందిని రాయ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ సోషల్ మీడియాలో కొత్తకొత్త లుక్స్‌లో కనిపిస్తూ అందరి మతులు పోగొడుతుంది. అయితే ఈ భామకి దైవ చింతన ఎక్కువేనని ప్రకటించిన విషయం తెలిసిందే. తనకు సమయం దొరికినప్పుడల్లా తిరుమలకి వెళుతుంది ఈ భామ. అయితే తాజాగా నందిని రాయ్ తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంది. తొలి ఎకాదశి సందర్భంగా.. మెట్ల మార్గంలో మోకాళ్లపై ఏడుకొండలపైకి చేరుకొని.. తిరుమలేశుడిని దర్శించుకుంది. అద్భుతమైన అనుభవం.. దేవుడికి కృతజ్ఞతలు చెప్పలేకుండా ఉండలేకపోతున్నా.. మోకాళ్లపై కొండపైకి వెళ్లి గోవిందుడి ఆశీస్సులు పొందానంటూ వీడియోను షేర్ చేసింది. కాగా ఈ వీడియో ఇపుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ భామ తెలుగులో మాయ, మోసగాళ్లకు మోసగాడు, సిల్లీ ఫెలోస్, శివరంజనీ చిత్రాల్లో నటించింది. వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో గాలివాన వెబ్ సిరీస్ కూడా చేసింది. స్పెషల్ సాంగ్‌లో కూడా మెరిసింది నందినీ రాయ్. ఈ హైదరాబాదీ భామ తెలుగుతోపాటు కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో కూడా నటించింది.





## ఇండియన్ ఇండస్ట్రీలలో ఫస్ట్

# 500 కోట్లు కొట్టిన సినిమాలివే!

ప్రస్తుతం ఇండియన్ మార్కెట్‌లో భారీ సినిమాకు హిట్ టాక్ వస్తే 1500 కోట్లకు పైగానే కలెక్షన్లు అందుకుంటున్నాయి. రీసెంట్‌గా పుష్ప 2 1800 కోట్ల మార్క్‌ను టచ్ చేయడంతో ఈ ట్రెండ్ స్పష్టమైంది. అయితే ఒకప్పుడు 500 కోట్ల మార్క్ అనేది చాలా ప్రత్యేకమైనదిగా భావించబడింది. మొదటగా ఈ రికార్డును బాలీవుడ్‌లో ఆమిర్ ఖాన్ సాధించారు. ఇండియన్ ఇండస్ట్రీల వారిగా మొదటిసారి 500 కోట్లు అందుకున్న సినిమాలు ఇవి..

**బాలీవుడ్ నుంచి ధూమ్ 3**

2013లో విడుదలైన ధూమ్ 3 బాలీవుడ్‌లోనే మొదటిసారి 500 కోట్ల క్లబ్‌లో చేరిన చిత్రం. అమీర్ ఖాన్ డిఫరెంట్ యాక్టింగ్ స్కిల్స్, అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌లు, వరల్డ్ రేంజ్ ఆడియెన్స్ కు తగిన గ్రాండ్ విజువల్స్ ఈ సినిమాను భారీ విజయంగా నిలిపాయి. ధూమ్ సిరీస్‌లో మూడో భాగంగా వచ్చిన ఈ సినిమా, భారతీయ ప్రేక్షకులతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ప్రభావం చూపించింది.

**టాలీవుడ్ నుంచి బాహుబలి**

బాహుబలి: ది బిగినింగ్ 2015లో భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త ట్రెండ్‌ను ప్రారంభించింది. రాజమౌళి దర్శకత్వంలో, ప్రభాస్, రానా, అనుష్క, తమన్నా నటనతో టాలీవుడ్‌ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లింది. సాంకేతికత, విలువలు కలిగిన కథనంతో ఈ సినిమా మొదటిసారిగా టాలీవుడ్ నుంచి 500 కోట్ల క్లబ్‌లో చేరింది. బాహుబలి 2 అయితే ఆ రికార్డులను మరింతగా అధిగమించింది.

**కోలీవుడ్ నుంచి 2.0**

2018లో రజనీకాంత్, అక్షయ్ కుమార్ ముఖ్య పాత్రల్లో నటించిన 2.0 కోలీవుడ్ నుంచి 500 కోట్ల క్లబ్‌లో చేరిన తొలి చిత్రం. శంకర్ విజువల్ ఫీస్ట్, రజనీకాంత్ క్రేజ్, అద్భుతమైన వర్క్ ఈ సినిమాను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాయి. భారతీయ సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో ఇది ఓ బిగ్ మూవీగా నిలిచింది.

**సాండల్‌వుడ్ నుంచి కేజీఎఫ్ -2**

2022లో విడుదలైన కేజీఎఫ్ చాప్టర్ 2 సాండల్‌వుడ్ నుండి 500 కోట్ల క్లబ్‌లో చేరిన మొదటి చిత్రం. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో యశ్ నటన, పవర్‌ఫుల్ స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు మాస్ అప్పీల్‌ను తీసుకువచ్చాయి. సాండల్‌వుడ్‌లోనే కాదు, పాన్ ఇండియా స్థాయిలో ఒక పెద్ద విజయంగా నిలిచింది. ఇవి చూసినప్పుడు, ఇండియన్ సినిమా ఇండస్ట్రీల అభివృద్ధి, వారి మార్కెట్ విస్తరణ స్పష్టంగా కనిపిస్తోంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్, కోలీవుడ్, సాండల్‌వుడ్ వరకు భారతీయ సినిమాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. 500 కోట్ల క్లబ్ అప్పట్లో ప్రత్యేకమైన మైలురాయిగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం పాన్ ఇండియా హీరోలకు 1000 కోట్ల మార్క్ సాధించడం మినిమమ్ టార్గెట్‌గా మారింది.

# ఆ నొప్పులు సరదాగా ఉంటాయ్ ..

టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడిరచింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.



# సంక్రాంతి వంటలు.. స్వీటు కొంచెం.. హాటు







## పల్లెల్లో మొదలైన సంక్రాంతి పిండివంటలు

సంక్రాంతికి ప్రతి ఇంట్లో పిండివంటలు ప్రత్యేకం..
కరకరలాడే జంతికలు.. నోట్లో వేసుకుంటే కరిగిపోయే సున్నుండలు..
తినేకొద్దీ తినాలనిపించే బొబ్బట్లు ఈ పండగ స్పెషల్‌గా చెప్పుకోవచ్చు..
అయితే పిండివంటల తయారీపై ధరల భారం పడుతోంది..
గతంలో ప్రతి ఇంట్లో పెద్దమొత్తంలో తయారు చేసుకునే ఈ వంటకాలు..
ఇప్పుడు సంప్రదాయానికి చాలన్నట్లుగా ఉంటోంది..
సంక్రాంతి పిండివంటలపై ప్రత్యేక కథనం..



నానమ్మ చేసే సున్నుండలు.. అమ్మమ్మ వండే అరిసెలు.. అత్తమ్మ పెట్టే జంతికలు.. ఇవి పల్లెటూళ్లో సంక్రాంతి నెలలో కనిపించే దృశ్యాలు. జనవరి నెల చొరబడిందంటే చాలు అందరూ చాలా హడావుడిగా పెద్దపండుగకు ఏ వంటకాలు చేయాలని సన్నాహాలు చేసుకుంటారు. ఈ పిండివంటకాలకు కావలసిన సరుకులను సిద్ధంచేసుకుని ఇంటిల్లపాదీ వంటలు చేయడంలో నిమగ్నమవుతారు. మార్కెట్‌లో వంటనూనె, పప్పులు, బెల్లం, పిండి. పంచదార, గ్యాస్‌వంటి ధరలన్నీ చుక్కలనంటినప్పటికీ అనాదిగా వస్తున్న ఆచారాన్ని అనుసరిస్తూ భారమైనా ఈ పిండివంటలను తయారుచేస్తున్నారు. ఆరోగ్యానికి హానిచేసే రంగులు, ఇతర కెమికల్స్ కలపకుండా తయారుచేసే ఈ పిండివంటలకు ఎంతో ప్రాచుర్యం ఉంది. సంక్రాంతి పండుగలో వండిన ఈ పిండివంటలను నెలల తరబడి పిల్లలు, పెద్దలు తింటుంటారు. వీటిలో అరిసెలు, సున్నుండలు, పోకుండలు, జంతికలు, చెక్కవడలు, బెల్లంగవ్వలు, మైసూరుపాకం వంటివి ప్రధానమైనవి. వీటి తయారీకి ఊరూవాడా ఒకటే హడావుడి. ఇప్పుడు మిక్సీలు, గ్రైండర్‌లవంటి యంత్రపరికరాలు రావడంతో తిరగలి, రోకలి, రుబ్బురోళ్ళ వద్ద మహిళల సందడి కానరావడం లేదు. కానీ వంటల హడావుడి మాత్రం పోటాపోటీగా కనిపిస్తుంది. ఈ పిండివంటల తయారీని పల్లెల్లో ఓ యజ్ఞంలా చేపడుతున్నారు. కుటుంబ సభ్యులతోపాటు ఇరుగుపొరుగువారి సహాయంకూడా తీసుకుని ఆప్యాయతానురాగాల కలబోతతో ఈ వంటకాలను సిద్ధం చేస్తున్నారు.

## యాంత్రిక జీవనంలో కష్టమవుతోంది..

కమ్యూనికేషన్ విప్లవం పుణ్యామా అంటూ సంప్రదాయ ఆచారాలు కొనసాగించడం కష్టంగానే ఉంటోంది. ఉమ్మడికుటుంబ వ్యవస్థ బీటలువారిన నేపథ్యంలో ఆప్యాయంగా పలకరించే తెలుగు పలుకులు కరవవుతున్న పరిస్థితుల్లో.. ఈ సంక్రాంతి వంటకాలను తయారు చేయడం ఏ ఏడాది కాయేడాది కష్టంగా మారుతోంది. సాంకేతిక విప్లవం పల్లెసీమల సంస్కృతిని చిన్నాభిన్నం చేయడానికి ఓపక్క కంకణం కట్టుకున్నప్పటికీ.. పెద్దలు దాన్ని ఎదురునిలిచి ఈ పండుగల సంప్రదాయాలను కొనసాగిస్తున్నారు. పట్టణాలవారైతే ఈ పిండివంటలను చేయడానికి తగిన తీరిక, ఓపిక లేకపోవడం, మరికొందరికి ఎలా చేయాలో కూడా తెలియకపోవడంతో ఇటువంటి మహిళామణుల కోసం అంగట్లోనూ ఈ రకం పిండివంటలను అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు. దీంతో రొటీన్‌కు భిన్నంగా స్వీట్‌లు, హాట్‌లను పక్కనపెట్టి ఈ పండుగకు మార్కెట్‌లో దొరికే అరిసెలు, సున్నుండలువంటి సంప్రదాయ తీపి, కారం వంటకాలను జోరుగా కొనుగోలుచేస్తున్నారు. మొత్తానికే ఏదైతేనేం సంక్రాంతి పండుగకు మాత్రం ఈ పిండివంటలు ప్రతీఇంటా ఉండితీరాల్సిందే.










## గ్రామాల అభివృద్ధే
# లక్ష్యంగా అభివృద్ధి పనులు

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ - సాలెగూడలో హాస్టల్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎంపీ గోడం నగేష్**





**ఉట్నూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

ప్రధాన మంత్రి జన్ మన్ పథకం నిధులతో రూ. 2 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో ఉట్నూర్ మండలం సాలెగూడలో నిర్మించనున్న హాస్టల్ భవన నిర్మాణ పనులకు ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శనివారం భూమి పూజ చేసారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడారు. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. అభివృద్ధి పనులకు అటవీ అనుమతులు ఆటంకిగా మారాయని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఫారెస్ట్ క్లియరెన్స్ ఇప్పించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎంపీ గోడం నగేష్ ను కోరారు. పీఎంజన్మన్ పథకంలో మంజూరైన రోడ్లు ఫారెస్ట్ సమస్యల కారణంగా రద్దవుతున్నాయని తెలిపారు. దీని మూలంగా అనేక సమస్యలు తలెత్తుతున్నాయని దీనికి పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ఆదివాసి తెగలలో అత్యంత వెనుకబడిన పీవీటిజీ గ్రామాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించి ఫారెస్ట్ క్లియరెన్స్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పెంబి మండల కేంద్రంలో ఏకలవ్య పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆదివాసీలకు మెరుగైన విద్యా, వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## పదేళ్లు అధికారంలో ఉండి
# ఆదివాసీలకు ఏం చేశారో కవిత చెప్పాలి

- కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..
- ఆదివాసీల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసీల అభివృద్ధికి ఏంచేశారో కవిత చెప్పాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రశ్నించారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విహార యాత్రకు వచ్చినట్లు ఇలా వచ్చి ఆలా వెళ్లిన కవిత తమ ఒత్తిడి వల్లనే సీఎం ఆదివాసీ ప్రతినిధులతో సమావేశమయ్యారని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఆదివాసీ వీరుడు కుమ్రం భీం కుటుంబానికి ఏం చేశారో చెప్పాలన్నారు. ఐటీడీఏలను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చరన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేకమంది విద్యార్థులు చనిపోతే పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో విద్యార్థికి మెరుగైన వైద్యం అందించినప్పటికీ దురదృష్టవశాత్తు చనిపోవడం బాధాకరమని తెలిపారు. స్వార్థ రాజకీయాల కోసం దీన్ని బిఆర్ఎస్ తప్పుద్రోవ పట్టించిందన్నారు.

**ఆదివాసీ అభివృద్ధికి బాటలు వేస్తున్న సీఎంకు ధన్యవాదాలు..**

సీఎం రేవంత్ రెడ్డి ఆదివాసీ సంఘాలతో సమావేశమై వారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులకు వందశాతం ఓవర్సీస్ స్కాలర్ షిప్, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు పంపు సెట్లు, గోండి బాషాలో బోధన, ఆదివాసీ వీరుడు కుమ్రం భీం జయంతి, వర్ధంతి వేడులకలను అధికారికంగా నిర్వహించ డానికి నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆదివాసీ ఉద్యమా ల్లో పాల్గొన్న ఉద్యమ కారులపై ఉన్న కేసులను ఎత్తివేస్తామని ప్రభుత్వం తెలిపిందని, ఆదివాసీల పక్షాన ప్రజా ప్రభుత్వా నికి, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు.

---



## రేవంత్ రెడ్డి సర్కార్‌లో
# ఆదివాసీలకు మంచి రోజులు

### మాజీ ఎంపీ సోయం బాపూ రావు

**ఆదిలాబాద్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆదివాసీలకు ఒరిగిందేమీ లేదని, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించాలని అధికారులకు ఆదేశాలివ్వడం హర్షణీయం అని, ఆదివాసులకు మంచి రోజులు రాబోతున్నాయి అని మాజీ ఎంపీ సోయం బాపూ రావుఅన్నారు. శనివారం కంది క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆదివాసీలకు ఒరిగిందేమీలేదని, మాయమాటలతో మభ్యపెట్టి మోసగించారని, ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి ఆదివాసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నో ఏండ్లుగా ఆదివాసులు తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సుధీర్ఘమైన పోరాటం, ఉద్యమం చేస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏనాడు ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి తమను పట్టించుకున్నపాపాన పోలేదన్నారు. మొదటిసారిగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, పెద్దలతో సమావేశమై వారి అభిప్రాయాలు సేకరించడం, అనేక సమస్యలపై చర్చించడం నిజంగా అభినందనీయమని తెలిపారు. ఆదివాసీలను అన్నిరంగాల్లో అభివృద్ధి పర్చాలనే ఆలోచనతో కంకణం కట్టుకుని, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పడం సంతోషకరమన్నారు. గత ప్రభుత్వం అనేక మాయమాటలు చెప్పి ఏ ఒక్క ఆదివాసీకి న్యాయం చేయలేదని విమర్శించారు. మళ్లీ ప్రతిపక్ష హోదాలోనూ బీఆర్ఎస్ అదే విధానాన్ని అవలంభిస్తోందని మండిపడ్డారు. ఆనాడు ఆదివాసీల ఉసురుతగిలే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీలు గోక గణేష్ రెడ్డి, బొల్లారం బాబన్న, నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, మహిళా నాయకురాలు శ్రీలేఖ, ఆదివాసీ నాయకులు పెందూర్ మోహన్, తానాజీ, సోయం అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఈనెల 17నుంచి 19వరకు
# బర్డ్‌వాక్ ఫెస్టివల్

**కాగజ్‌నగర్ డివిజన్‌లో 3వేల రకాల పైగా పక్షులు**

**వంద మందికి పైగా పాల్గొననున్న పక్షిప్రేమికులు**

**కాగజ్‌నగర్, జనవరి 11 (ప్రభాత సమాచారం)**

మనిషి నిద్ర లేవక ముందే ప్రకృతి మేలుకుంటుంది. సూర్యుడు లేలేత అరుణ కిరణాల వెచ్చదనం వెలుగులను ప్రసాదిస్తుంది. పక్షుల కిలకిల రావాల సవ్వడి సంగీత జరిలా వినిపిస్తుంది. మనసుపెట్టి చూడాలే గాని ప్రకృతి ఒక సంగీత, సాహిత్య నిలయం. అలాంటి నిలయంలోని అనుభూతులను పర్యటకులకు చూపించేందుకు జిల్లా అటవీశాఖ కొన్నేళ్లుగా చేస్తున్న ప్రయత్నమే బర్డ్‌వాక్ ఫెస్టివల్. ప్రకృతి పక్షి ప్రేమికుల కోసం బర్డ్ వాక్ ఫెస్టివల్ పేరిట 17, 18, 19 తేదీల్లో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

---

# కథనాలు కదిలించాయ్..!

- మాటేగాం ఉన్నత పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయుడు రమణారావుపై కొనసాగుతున్న అధికారిక విచారణ
- ప్రభాత సమాచారం వరుస కథనాలకు వార్తకు స్పందన
- రంగంలోకి దిగిన ప్రత్యేక అధికారులు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

భైంసాలో ఎట్లా ఉంటావో చూస్తా ....అనే శీర్షికతో ఈనెల 4 న 'ప్రభాత సమాచారం' దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు లోకేశ్వరం మండల విద్యాధికారి చంద్రకాంత్‌ను విచారణ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 30న రాత్రి అనధికార వేళల్లో ఒక హెూటల్లో టీ తాగుతున్న భైంసా పట్టణంలోని మదీనా కాలనీ ప్రధానోపాధ్యాయుడి పై ఇప్పటికిప్పుడే సర్వీస్ సర్టిఫికెట్ (ఇతరులకు సంబంధించిన) జారీ చేయాలని ఒక ప్రముఖ సంఘ నాయకుడు, భైంసా మండలంలోని మాటేగాం ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ అయిన బి.వి.రమణారావు బెదిరింపులకు పాల్పడినట్లు మదీనా కాలనీ హెడ్మాస్టర్ పోలీసులకు, విద్యాశాఖ ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేయడమే కాకుండా, మీడియా ముందు తన గోడును చెప్పిన విషయం అందరికీ సువిధితమే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు ఈనెల 8న లోకేశ్వరం మండల విద్యాధికారి చంద్రకాంత్ ను విచారణ అధికారిగా నియమిస్తూ 7 పని రోజుల్లో విచారణ నివేదికను సమర్పించాలని ఆదేశించారు. దీంతో విచారణ అధికారి చంద్రకాంత్ ఈనెల 10న మదీనా కాలనీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రషీద్‌ను విచారించి వివరాలను నమోదు చేసుకున్నారు. కాగా పాఠశాలలకు సెలవులు రావడంతో పాఠశాలల పునః ప్రారంభం అనంతరం మాటేగాం ఉన్నత పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయుడు బి.వి. రమణారావును విచారించనున్నట్లు తెలిసింది.